క్లుప్తంగా

28న బీఎస్పీ నిరాహార దీక్ష



నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ ధర్నాచౌక్‌లో ఈనెల 28న బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఒక్కరోజు నిరాహార దీక్ష నిర్వహిస్తున్నట్లు బహుజన్ సమాజ్ పార్టీ నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ ఇన్‌చార్జి నీరడీ లక్ష్మణ్ తెలిపారు. నగరంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 ప్రిలిమ్స్ పేపర్ లీక్ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పేపర్ లీకేజీపై సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు.నిరుద్యోగులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై, నిరాహార దీక్షను విజయవంతం చేయాలని కోరారు. నాయకులు రాజశేఖర్, ఉపాధ్యక్షుడు షకీల్ అహ్మద్, సభ్యులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 15న ఎగ్జిబిషన్



నిజామాబాద్ సిటీ: నగరంలో వచ్చేనెలా ఏప్రిల్ 15న 40వ అఖిల భారత వ్యవసాయ, పారిశ్రామిక ప్రదర్శన(ఎగ్జిబిషన్) ప్రారంభించడానికి సన్నహాలు చేస్తున్నట్లు సొసైటీ ప్రధాన కార్యదర్శి బంటు రాజేశ్వర్ తెలిపారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఆదివారం వారు ఎగ్జిబిషన్ ఏర్పాటుకు భూమిపూజ నిర్వహించారు. ఈసందర్భంగా బంటు రాజేశ్వర్ మాట్లాడుతూ.. ఈ సంవత్సరం 41రోజుల పాటు ఎగ్జిబిషన్ కొనసాగనుందని, ఇందులో 240 వివిధ రకాల స్టాల్స్ ఉంటాయని తెలిపారు. సొసైటీ సభ్యులు గంగారెడ్డి, దాసరి నర్సింహులు, భక్త వత్సలం నాయుడు, లక్కంరెడ్డి, రామచంద్ర రెడ్డి, వినోద్ కుమార్, దిగంబర్, ఆనంద్ రావు, సాంబయ్య, వంశీ, మహేష్ పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన




సిరికొండ: మండలంలోని తాటిపల్లి, జినిగ్యాల, చీమన్‌పల్లి గ్రామాల్లో వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలను ఏవో వెంకటేష్ ఆదివారం పరిశీలించారు. పొలాల వద్దకు వెళ్లి పంటలు దెబ్బతిన్న రైతుల వివరాలను నమోదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పూర్తి నివేదికను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు. సర్పంచ్ తిరుపతి, ఉపసర్పంచ్ సంతోష్, ఏఈవో రోచన రైతులు పాల్గొన్నారు.

పూర్తికావొస్తున్న అటవీశాఖ భవనం పనులు



సిరికొండ: సిరికొండ రేంజ్ పరిధిలోని పందిమడుగు గ్రామంలో అటవీశాఖ సెక్షన్ అధికారి కార్యాలయానికి నూతన భవనాన్ని నిర్మిస్తున్నారు. పందిమడుగు సెక్షన్ కార్యాలయ భవన నిర్మాణానికి అటవీ శాఖ కంపా నిధులు రూ. 32 లక్షలు మంజూరయ్యాయి. మంజూరైన నిధులతో నూతన భవనాన్ని నిర్మిస్తున్నారు. భవన నిర్మాణ పనులు పూర్తి కావొచ్చాయి. భవన నిర్మాణం పూర్తయితే పందిమడుగు సెక్షన్ అటవీశాఖ అధికారులకు ప్రయోజనం చేకూరనుంది. పందిమడుగు సెక్షన్ పరిధిలో పందిమడుగు, చీమన్‌పల్లి, పాకాల నార్త్, పాకాల సౌత్, తిరుపతి గుట్ట అనే ఐదు బీట్లు ఉన్నాయి.

నిత్యవసర సరుకుల పంపిణీ



నిజామాబాద్‌నాగారం: నగరంలోని దుబ్బ ప్రాంతంలోగల ఓ బాధిత కుటుంబానికి ఆదివారం శ్రీలక్ష్మి చేయూత సేవా సమితి సభ్యులు కిరాణ సామగ్రి, రూ.ఐదువేల నగదును అందజేశారు. వంగల రమణాచారి, భూషణ్ చారి, లక్ష్మణ్, శామ్ కుమార్ పాల్గొన్నారు.

కాజ్‌వే నిర్మించేదెప్పుడో?

- గతేడాది పడకల్ పెద్దమ్మ వాగులో ధ్వంసమైన కాజ్‌వే
- ఇబ్బందులు పడుతున్న రైతులు



పడకల్ పెద్దమ్మ వాగులో ధ్వంసమైన కాజ్‌వే

జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్ గ్రామంలోని పెద్దమ్మ వాగులో నిర్మించిన కాజ్‌వే గతేడాది జూలైలో కురిసిన భారీ వర్షాలకు కొట్టుకుపోయింది. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ వాగుపై రైతులందరు తలా కొంత మొత్తాన్ని జమా చేసుకుని సుమారు రూ.5లక్షల వ్యయంతో కాజ్‌వేను నిర్మించుకున్నారు. కానీ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కాజ్‌వే పూర్తిగా ధ్వంసమైంది. దీంతో వాగుకు అటువైపు వ్యవసాయ పొలాలు ఉన్న రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇటీవల యాసంగి సమయంలో రెండు కిలోమీటర్ల దూరం నుంచి తిరిగి వచ్చి వివిధ పంటలను సాగు చేసుకున్నారు. కానీ పంటలకు అవసరమైన ఎరువులు చల్లుకోవడానికి మందులను తరలించుకుపోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. కొందరు రైతులు జొన్న, మొక్కజొన్న పంటలను వేసుకున్నారు. ప్రస్తుతం కోత దశలో ఉంది. కానీ వ్యవసాయ పంటల వద్దకు కోత కోయడానికి యంత్రాలు రాకపోవడంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అంతేకాక కూరగాయలు పండించిన రైతులు మార్కెట్‌కు తరలించాలంటే అనేక అవస్థలు పడాల్సి వస్తోంది.

'మనోహరాబాద్ కాజ్‌వే' సైతం..

పడకల్ పెద్ద చెరువు తెగిపోవడంతో కింది భాగంలో ఉన్న పడకల్ పెద్దమ్మ వాగుపై ఉన్న కాజ్‌వే, మనోహరాబాద్ వాగుపై ఉన్న కాజ్‌వేలు ధ్వంసమయ్యాయి. దీంతో రెండు గ్రామాల రైతులు అనేక అవస్థలు పడుతున్నారు. ఇదే వాగుపై దగ్గరలో కొత్తగా బ్రిడ్జి నిర్మాణం జరుగుతోంది. దీంతో రైతులు పంటపొలాలకు వెళ్లడానికి రెండు కిలోమీటర్ల దూరం నుంచి తిరిగి రావల్సి వస్తోంది. దీంతో వ్యయప్రయాసలను ఎదుర్కొవాల్సి వస్తోంది. ఇప్పటికైనా ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందించి నిధులు మంజూరు చేసి వెంటనే వాగుపై కాజ్‌వే నిర్మించి, ఇబ్బందులు తొలగించాలని రైతులు కోరుతున్నారు.



మనోహరాబాద్ శివారులో..

వాగు దాటలేకపోతున్నాం..



పడకల్ గ్రామ శివారులోని పెద్దమ్మ వాగుపై ఉన్న కాజ్‌వే ధ్వంసం కావడంతో వాగు దాటడానికి చాలా ఇబ్బందులు పడుతున్నాము. వరి పంటకు మందులు చల్లుకుందామంటే బైక్‌పై యూరియా బస్తాలను వేసుకుని వాగు దాటడం కష్టంగా మారింది. అదేవిధంగా వ్యవసాయ యంత్రాలు వాగు దాటి రావడానికి ఇబ్బందులు పడుతున్నారు.

–లాదే సంజీవ్, రైతు, పడకల్

కొత్తగా కాజ్‌వే నిర్మించాలి..



పెద్దమ్మ వాగుపై కాజ్‌వే లేకపోవడంతో అనేక అవస్థలు పడుతున్నాం. ఏడు నెలలుగా వాగులో నుంచి దాటాలంటే ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొవాల్సి వస్తోంది. గతేడాది జూలైలో కాజ్‌వే నిర్మాణం కోసం అధికారులకు విన్నవించాం. ఇంత వరకు ఎలాంటి స్పందన లేదు. నిధులు మంజూరు చేసి వాగుపై కొత్తగా కాజ్‌ను నిర్మించాలి.

–రొడ్డ సాయన్న, మనోహరాబాద్

సీసీ రోడ్డు పనులు ప్రారంభం





సుద్దపల్లిలో రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు.. మంచిప్పలో..

డిచ్‌పల్లి: మండలంలోని సుద్దపల్లి గ్రామంలో ఉపాధిహామీ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం సర్పంచ్ పానుగంటి రూపసతీష్‌రెడ్డి ప్రారంభించారు. ఎంపీటీసీ ఎంబడి సంతోషం, ఉప సర్పంచ్ సుద్ద గంగారాం, సొసైటీ వైస్ చైర్మన్ ఆరేపల్లి గంగారాం, వీడీసీ సభ్యులు ఎంబడి రెడ్డి, నరహరి, వార్డు సభ్యులు గణేష్, సాయిలు, శ్రీనివాస్, భూమయ్య, భూషణ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని మంచిప్పలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులను ఆదివారం సర్పంచి ఇందూరి సిద్ధార్థ, వీడీసీ ప్రతినిధులు భూమిపూజ చేసి, ప్రారంభించారు. వీడీసీ అధ్యక్షుడు నవీన్, గ్రామస్తులు, నాయకులు వెంకట్రాం, సాయిరెడ్డి, గాంధారి శ్రీనివాస్, సాయిరాం, దేవిదాస్ పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



మోపాల్‌లో పరిసరాలను శుభ్రం చేస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు



గుండారం గ్రామంలో..

మోపాల్(నిజామాబాద్‌రూరల్): పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్–5 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్ అంబర్‌సింగ్ పేర్కొన్నారు. మండలకేంద్రంలో గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ఆధ్వర్యంలో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు ఆదివారం పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం పరిసరాల పరిశుభ్రత వల్ల కలిగే ప్రయోజనాలను ర్యాలీ నిర్వహించి ప్రజలకు వివరించారు. సర్పంచ్ రవి, వీడీసీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, మహాలక్ష్మీ ఆలయ కమిటీ చైర్మన్ శోభన్ బాబు పాల్గొన్నారు.

గుండారం గ్రామంలో..

నిజామాబాద్ సిటీ: రూరల్ మండలం గుండారం గ్రామంలో ఆదివారం నిజామాబాద్ గిరిరాజ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు స్వచ్ఛభారత్ నిర్వహించారు. సర్పంచ్ లక్ష్మన్‌రావు, ఉపసర్పంచ్ శంకర్‌రెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం కుమారస్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

రోటరీ కార్యక్రమాలపై సెమినార్

నిజామాబాద్ సిటీ: హైదరాబాద్‌లో 2023–24 సంవత్సరానికి ఎన్నికైన రోటరీ జేమ్స్ అధ్యక్ష్య, కార్యదర్శుల సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ భూలోకం విజయ్‌కాంత్‌రావు, బంగారి వీరబ్రహ్మంలు పాల్గొన్నారు. 2023–24 సంవత్సరంలో చేపట్టే కార్యక్రమాల గురించి చర్చించారు. రోటరీ గవర్నర్ బూసిరెడ్డి శంకర్‌రెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ వి శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.



సెమినార్‌లో పాల్గొన్న రోటరీ జేమ్స్ సభ్యులు

'వర్గీకరణ' ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం



బోధన్‌లో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి, మాట్లాడుతున్న మహాజన సోషలిస్టు పార్టీ నేతలు

బోధన్: ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమాన్ని దశలవారీగా ఉధృతం చేస్తామని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కో–ఆర్డినేటర్ దల్లా సురేష్ పేర్కొన్నారు. పట్టణంలోని అంబేడ్కర్ కాలనీలో ఆదివారం ఆయన ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. వర్గీకరణ విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ద్రోహం చేస్తోందన్నారు. 31న కలెక్టరేట్ ముట్టడి, ఏప్రిల్ 4న హైదరాబాద్ నగర రహదారులన్నీ దిగ్బంధం వంటి కార్యక్రమాలను తలపెట్టామని తెలిపారు. నాయకులు లక్ష్మీగారి భూమయ్య, పట్టణ అధ్యక్షుడు తాడెం అబ్బయ్య, శంకర్, వినోద్, నగేష్, వీరయ్య, దేవదాస్ పాల్గొన్నారు.

నగరంలో నేడు

కాంగ్రెస్ భవన్ వద్ద సత్యాగ్రహదీక్ష

ఖలీల్‌వాడి: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై అనర్హత వేటుకు నిరసనగా సోమవారం(నేడు) ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కాంగ్రెస్ భవన్ వద్ద సత్యాగ్రహ దీక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దీక్షకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. రాహుల్ గాంధీపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రను తిప్పకొట్టాలని నేతలకు, కార్యకర్తలను కోరారు.

ఆధ్యాత్మికం

గ్రామ దేవతలకు జలాభిషేకం



డిచ్‌పల్లి: మండలంలోని నర్సింగ్‌పూర్ (కొత్తపేట్) గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామదేవతలకు జలాభిషేకం నిర్వహించారు. డప్పువాయిద్యాలతో ఇంటికొకరు చొప్పున మహిళలు గంగా జలాలను తీసుకొనివచ్చి గ్రామ దేవతల ఆలయాలకు చేరుకుని జలాభిషేకం నిర్వహించారు. వీడీసీ సభ్యులు, సర్పంచ్ నల్లవెల్లి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం



నిజామాబాద్ సిటీ: నగరంలోని చంద్రనగర్‌లో ఆదివారం ఇంటింటా శ్రీ గోవిందమాంబ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి కల్యాణం కార్యక్రమంలో భాగంగా జిల్లా విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం(వీవా) ఆధ్వర్యంలో మాత గోవింద మాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. వీవా జిల్లా అధ్యక్షుడు రాఘవపురం గోపాలకృష్ణాచార్య, కోశాధికారి శ్రీధరాచార్య, చిన్నరాజులు, మాధురి, నాంపల్లి గోపాల్, ఆకాష్, ప్రదీప్ పాల్గొన్నారు.

గుండెనొప్పితో ఒకరి మృతి?

ఖలీల్‌వాడి: నగరంలోని తన స్నేహితుడి ఇంటికి వెళ్లిన ఓ వ్యక్తి గుండెనొప్పితో మృతిచెందాడు. ఎస్సై సాయినాథ్ తెలిపిన వివరాలు ఇలా.. నగరంలోని పాత నాగరంకు చెందిన తోకల సురేష్ (56) రెండు రోజుల క్రితం తన భార్య నవనీతతో గొడవ పడి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. అనంతరం తన స్నేహితుడైన చంద్రబాబు నాయుడు కాలనీలోని హన్మంతు వద్దకు వెళ్లాడు. అదేరోజు రాత్రి వారితోపాటు ఇంటి బయట రోడ్డు మీద పడుకున్నాడు. ఉదయం 6 గంటల సమయంలో సురేష్ మృతిచెందాడు. ఛాతి నొప్పితో చనిపోయి ఉంటాడని మృతుడి భార్య నవనీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

ఎడపల్లి(బోధన్): ప్రజలు సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, ఫోన్‌కు వచ్చే తెలియని లింకులను ఓపెన్ చేయవద్దని ఏఎస్సై ఇలియాస్ తెలిపారు. మండలంలోని సాటాపూర్ గేట్ వద్ద ఆదివారం ఆయన ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఖాతాల నుంచి డబ్బులు పోతే వెంటనే డయల్ 100కు కాల్ చేయాలన్నారు.

ఆత్మీయ సమ్మేళనాలను జయప్రదం చేయాలి

డిచ్‌పల్లి: మండలంలో త్వరలో నిర్వహించనున్న బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనాలను జయప్రదం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు చింత శ్రీనివాస్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన బీఆర్‌ఎస్ సర్పంచులు, ఉప సర్పంచులు, వివిధ విభాగాల ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆదేశాల మేరకు ఏప్రిల్ 1న డిచ్‌పల్లి శివారులోని కేఎస్‌ఆర్ గార్డెన్స్‌లో 17 గ్రామాలకు, ఏప్రిల్ 3న బర్ధిపూర్ శివారులోని అమృతగార్డెన్స్‌లో 17 గ్రామాలకు సంబంధించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో ఆత్మీయ సమ్మేళనం సదస్సులు నిర్వహిమని తెలిపారు. ఈ సమ్మేళనాలకు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. జెడ్పీటీసీ ఇందిర లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.



డిచ్‌పల్లిలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నేతలు

ప్రభుత్వ భూములు పేదలకు పంచాలి

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం మల్కాపూర్(ఏ) గ్రామంలో ప్రభుత్వ భూములను పేద ప్రజలకే పంపిణీ చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం వారు రూరల్ ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో ప్రభుత్వ భూములు 360ఎకరాలు ఉన్నాయని, ఇందులో 150ఎకరాలు గుట్ట ప్రాంతం పోను మిగులు 200 ఎకరాల భూములను గ్రామ ప్రజలకే పంపిణీ చేయాలని కోరారు. దీనిపై స్పందించిన ఆర్టీసీ చైర్మన్ ఇది తన పరిధిలోని లేని అంశమని, దీనిపై అధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న బాజిరెడ్డి గోవర్ధన్

మంత్రి ప్రశాంత్‌రెడ్డికి కృతజ్ఞతలు

సుభాష్‌నగర్: ఎస్‌ఈఆర్‌పీ (సెర్ప్) ఉద్యోగుల సర్వీస్‌ను రెగ్యులరైజ్ చేసినందుకు సీఎం కేసీఆర్, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి ఎంప్లాయీస్ జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా మంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. మంత్రిని కలిసిన వారిలో ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్ అలుక కిషన్, టీఎన్‌జీవో నాయకులు సుమన్, ఉద్యోగులు, తదితరులు ఉన్నారు.



సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని చిన్నాపూర్ గ్రామానికి చెందిన ఓ బాధిత కుటుంబానికి ఆదివారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కును రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తన నివాసంలో అందజేశారు. ఈసందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పేదలకు వరంగా మారాయన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుండారంలో ఇఫ్తార్ విందు



నిజామాబాద్ సిటీ: రూరల్ మండలం గుండారం గ్రామంలో ఆదివారం ఎంపీటీసీ అంకాల గంగాధర్ ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. సర్పంచ్ లక్ష్మన్‌రావు, వీడీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	58,800	వెండి (కిలో)	71,200
22 క్యారెట్స్	54,205	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	24	క్యాప్సికం	50	70
బెండకాయ	50	70	గాజరుగడ్డ	15	30
జీరకాయ	50	70	పచ్చిమిర్చి	35	60
దొండకాయ	30	50	దోసకాయ	15	30
బీర్నీసుకాయ	40	60	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిగడ్డ	10	20
వంకాయ	20	40	గోబిపువ్వు	20	40
పాలకూర	20	40	బీట్‌రూట్	20	40
మెంతికూర	40	60	గోరు చిక్కుడు	50	70
కొత్తిమీర	20	40	చిక్కుడుకాయ	40	60
పుదీనా	30	60			

– ఇందూరు

నగరంలో వైద్యశిబిరం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని జిల్లా పద్మశాలి సంఘ భవనంలో ఆదివారం కోటగల్లీ తర్ప పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శాలిని హార్ట్ హాస్పిటల్ సౌజన్యంతో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్యులు కూరపాటి కళ్యాణ్ కూరపాటి కార్తీక్, నవీన్ గుజ్జేటి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. సంఘం అధ్యక్ష కార్యదర్శులు సుదర్శన్, రమేష్, యాదగిరి, పుల్గం హన్మాండ్లు, గుజ్జేటి వెంకట్ నర్సయ్య, సంఘం ప్రతినిధులు సిలివేరి గణేష్, కైరంకొండ బాల్‌రాజ్, పెంటి రాజు, మచ్చ చంటయ్య,నగేష్ పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)

స్క్రీన్–1– జాక్ వైక్ చాప్టర్–4 – 10.15,4.10
బలగం –1.20,7.30
ఆరెంజ్(తెలుగు)–10.20

స్క్రీన్–2– ఆరెంజ్–తెలుగు–10.30,7.30
జాక్ వైక్ చాప్టర్–4 –1.20,10.25
రంగమార్తాండ–4.30

స్క్రీన్–3– దాస్ కా దమ్కీ – 10.30, 1.30, 4.30, 7.30,10.25

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్–1– జాన్ విక్ చాప్టర్–4(తెలుగు),12.00
జాన్ విక్ చాప్టర్–4(ఇంగ్లీష్),3.30,7.00,10.30

స్క్రీన్–2 – రంగమార్తాండ–12.05
దాస్ కా దమ్కీ–3.20 ,10.00
జాన్ విక్ చాప్టర్–4 (తెలుగు)–6.30

స్క్రీన్–3– కోస్టి –(తెలుగు)–10.20,1.20
గీతసాక్షిగా –(తెలుగు),4.05
రంగమార్తాండ –(తెలుగు)7.00,10.15

స్క్రీన్–4– తు జూతి మే మక్కర్(హిందీ),1.05
బలగం–(తెలుగు),4.35,10.20
ఫజామ్..ఫ్యూరీ ఆఫ్ ది గాడ్స్,7.25

దేవి – దాస్ కా దమ్కీ
నటరాజ్ – కోస్టి (తెలుగు)
లలితామహల్ – రంగమార్తాండ
విజయ్ – బలగం

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	230
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750